# ప్రశ్నోపనిషత్తు

– డా. ఆకెళ్ళ విభీషణశర్మ

**ఉపోద్ఘాతము :**

అథర్వణ వేదానికి చెందిన ముండక, మాండూక్య ప్రశ్నఉపనిషత్తులు ప్రసిద్ధమైనవి. ఈ ప్రశ్నోపనిషత్తు జ్ఞానాన్వేషణకు పెన్నిధి. మాండూక్యోపనిషత్తులో వివరించబడ్డ జాగ్రద్, స్వప్న, సుషుప్తి అనే మూడు స్థితులను విశ్లేషించడంవల్ల, ప్రశ్నోపనిషత్తు ‘ సహఉపనిషత్తు ’ గా విద్వాంసులు పరిగణిస్తారు. ఆరు అధ్యాయాలున్న ఈ ఉపనిషత్తు ప్రాణుల మూలసృష్టిని, మానవ ప్రకృతిని, ప్రాణస్వభావకారణాన్ని, మానవ ప్రకృతిలోని మానసిక స్థితిని, ప్రణవాన్ని, మానవునిలోని పారమార్థికతత్త్వాన్ని తెలియజేస్తోంది.పిప్పలాద మహర్షిని – భరద్వాజ పుత్రుడైన సుకేశుడు, శిబి తనయుడైన సత్యకాముడు, సూర్యుని మనుమడు గార్గ్యుడు, అశ్వలుని కొడుకు కౌసల్యుడు, విదర్భదేశానికి చెందిన భార్గవుడు, కత్య పుత్రుడు కబన్ధి అనే ఆరుగురు సమిధలు చేతబట్టుకొని జ్ఞానానికై ఆశ్రయించారు.

పిప్పలాద మహర్షి వారితో మీరు తపస్సు, బ్రహ్మ చర్యదీక్షను ఒక సంవత్సరం కొనసాగించి తరువాత వస్తే జ్ఞానసాధన మార్గాన్ని బోధిస్తానన్నాడు. వారు ఒక సంవత్సరం మరింత శ్రద్ధగా తపోమయ జీవనాన్ని గడిపి మళ్ళీ పిప్పలాద మహర్షి వద్దకు వచ్చి ప్రశ్నలతో ఆశ్రయించారు. ఆరుగురు ఆరుప్రశ్నలు వేశారు. 1) ప్రాణులు ఎక్కడ నుండి ఉద్భవిస్తున్నాయి?2) మనిషిలో ఏ ఏ దేవతల శక్తులు పనిచేస్తున్నాయి? 3) ఆ శక్తులు ఎలా పని చేస్తాయి? 4) మనిషి నిద్రిస్తున్నా, అతడిలో మేల్కొని ఉండేది ఎవరు? 5) ఓంకార ధ్యానం అంటే ఏమిటి? 6) ఆత్మ ఎక్కడ ఉంటుంది? అనేక సంబంధిత విషయాలను కూడా చెబుతూ ఆ ప్రశ్నలకు పిప్పలాద మహర్షి విస్తారంగా

ప్రబోధం చేశారు. సూర్యుడు ఉదయించి తూర్పు దిశలో వ్యాపించి తనకిరణాలతో తూర్పున ప్రాణాన్నిస్తున్నాడు. క్రమంగాదక్షిణ, పశ్చిమ, ఉత్తర, క్రింద, పైన అలాగే అంతర్దిశలు అన్నింటా ప్రకాశం వ్యాప్తంచేస్తూ ఆయా భాగాలకు, తన కిరణాలతో ప్రాణాన్ని అందిస్తున్నాడు. సమస్తప్రాణులు పని జేయడానికి సహస్రకిరణాలతో శక్తినిస్తున్నాడు. కనుక సూర్యుడు సమస్త ప్రాణుల రూపంగా స్తుతించబడుతున్నాడు.

పరమాత్మ మనిషిని సమున్నతుడిగాసృష్టించి జీవించడానికి రెండు మార్గాలు ఏర్పరిచాడు. ఉత్తరాయణంలో తపస్సు బ్రహ్మచర్యం పాటించి, యాగాలు, సత్కార్యాలు చేసిన వారు చంద్రలోకాన్ని పొందుతారు. సంతానాన్ని కోరే ఋషులు దక్షిణాయన మార్గంలో వెడుతున్నారు. వారు మళ్ళీ జన్మిస్తున్నారు. ఆహారమే ప్రజాపతి, ఆహారం నుంచే రేతస్సు కలుగుతుంది. దాని నుండి ప్రాణులు జన్మిస్తాయి. ఇహలోకంలో సత్ప్రవర్తనతో ఉండేవారు భగవల్లోకాన్ని పొందుతారు, వంచన, అసత్యం, కాపట్యం కలవారు ఉత్తమలోకాన్ని పొందరు.

ఆకాశం, వాయువు, అగ్ని, జలం, భూమి, వాక్కు, మనస్సు, చూపు, వినే స్వభావం, అనే దేవతలు, మనిషిని నడిపిస్తున్నాయి. ఈ తొమ్మిది శక్తులు జీవుని శరీరాన్ని దాల్చి భరిస్తున్నాయని అనుకొంటారు. అయితే తేనెటీగలు తేనెటీగలరాణి నిష్క్రమించగానే తక్కిన తేనెటీగలన్నీ ఎలా వెళ్ళిపోతాయో, అలాప్రాణం నిష్క్రమిస్తే తక్కినవన్నీ విఫలం అవుతాయి. కనుక ప్రాణమే నడిపేశక్తి, ప్రాణమే పరమాత్మ.

అయితే ఈ ప్రాణం ఎలా శరీరాల్లోకి వస్తోంది. దాని స్వరూప, స్వభావాలు కూడా చెప్పబడ్డాయి. ఆత్మతో ప్రాణం నీడలా సంచరిస్తూ, అనేక విధాలుగా ఉంటుంది. అపాన, వ్యాన, ఉదాన, సమానాలు కూడా ప్రాణ సమాలే. వీటి గతులతోనే మానవజీవనం ఆధారపడిఉంది.

మనిషిలో జాగ్రత్, స్వప్న, సుషుప్తి దశలుంటాయి. నిద్రిస్తున్నప్పుడు ఇంద్రియాలన్నీ మనస్సులో లీనమౌతాయి. అయితే అగ్నులు మేల్కొని ఉంటాయి. అవి ఉచ్ఛ్వాస నిశ్వాసాలనే రెండు అహూతులతో ప్రాణశక్తిని నిలుపుతాయి. నిద్రలో శరీరం సుఖాన్ని పొందుతుంది. అయితే శక్తివంతమైన ఆత్మ శరీరంలో ఉంటుంది. దీన్ని అనుభూతితో గ్రహించాలి. ఆ అమరమైన ఆత్మను అనుభూతితో గ్రహించిన జీవుడు సర్వజ్ఞుడై, సమస్తాన్ని పొందుతాడు.

కర్మ, భక్తి, జ్ఞానయోగాల శక్తిని ఇముడ్చుకొన్న ఓంకారం మంత్రం కొందరిలో సాధారణ స్థితిని,మరి కొందరిలో ఉన్నతస్థితిని కలిగి ఉంటుంది. జీవుడు తన ధ్యానశక్తి అంతస్థు కొలది ఈ స్థితులను పొందుతాడు. తరువాత మూడు దశలలో ఉన్నతిని పొందుతాడు, కానీ నాల్గోదశలో తాదాత్మ్య ఓంకారసాధనతో మహాత్ములవుతారు. వారు ప్రశాంతంగా వార్ధక్యంలేని, మరణాదులులేని, భయాలకు లోబడని ఉన్నతమైన పరమాత్మని ఓంకార మార్గంతో పొందుతున్నారు.

శరీరంలోని ఆత్మనుండే పదహారు అంగాలు ఉద్భవమౌతాయి. ఆత్మవల్లే ప్రాణం మనుగడ ఆధారపడి ఉంటుంది. మనిషి ఈసత్యాన్ని గ్రహించి ఆత్మతత్త్వాన్ని, మహత్త్వాన్ని అనుభవైకవేద్యం చేసుకోవాలి. అందువల్ల నదులు సముద్రాన్ని చేరి అస్తిత్వాన్ని వదులుకొన్నట్లుగా, శరీరం, మనస్సు, ప్రాణం అన్నీ ఆత్మలో కరిగిపోతాయి. ఆత్మ అంగాలు లేనిదిగా, మరణరహితంగా శోభిల్లుతుంది. జ్ఞానిగా ఎదగడానికి ఈ ప్రశ్నోపనిషత్తు ఒక మహత్తరమైన బోధను ప్రసాదించే మహాతత్త్వసంపద.

స్వస్తి

# ప్రశ్నోపనిషత్

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ ప్రథమః ప్రశ్నః**

ఓం సుకేశా చ భారద్వాజః శైబ్యశ్చ సత్యకామః సౌర్యాయణీ చ గార్గ్యః
కౌసల్యశ్చాశ్వలాయనో భార్గవో వైదర్భిః కబంధీ కాత్యాయనస్తే హైతే
బ్రహ్మపరా బ్రహ్మనిష్ఠాః పరం బ్రహ్మాన్వేషమాణా ఏష హ వై తత్సర్వం
వక్ష్యతీతి తే హ సమిత్పాణయో భగవంతం పిప్పలాదముపసన్నాః ॥ ॥ 1.1 ॥

తాన్హ స ఋషిరువాచ భూయ ఏవ తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా
సంవత్సరం సంవత్స్యథ యథాకామం ప్రశ్నాన్ పృచ్ఛత యది
విజ్ఞాస్యామః సర్వం హ వో వక్ష్యామ ఇతి ॥ ॥ 1.2 ॥

అథ కబంధీ కాత్యాయన ఉపేత్య పప్రచ్ఛ ।
భగవన్ కుతో హ వా ఇమాః ప్రజాః (ప్రజాయంతే?) ఇతి ॥ ॥ 1.3 ॥

తస్మైస హోవాచ ప్రజాకామో వై ప్రజాపతిః స తపోఽతప్యత
స తపస్తప్త్వాస మిథునముత్పాదయతే । రయిం చ ప్రాణం
చేత్యేతౌ మే బహుధా ప్రజాః కరిష్యత ఇతి ॥ ॥ 1.4 ॥

అదిత్యో హ వైప్రాణో రయిరేవ చంద్రమా రయిర్వాఏతత్ రశ్మిషు సన్నిధత్తే ।
యద్దక్షిణాం. యత్ ప్రతీచీం యదుదీచీం యదధో యదూర్ధ్వం యదంతరా
దిశో యత్ సర్వం ప్రకాశయతి తేన సర్వాన్ ప్రాణాన్ రశ్మిషు సన్నిధత్తే ॥ ॥ 1.5 ॥

సర్వం యన్మూర్తం చామూర్తం చ తస్మాన్మూర్తిరేవ రయిః. అథాదిత్య ఉదయన్
యత్ ప్రాచీం దిశం ప్రవిశతి తేన ప్రాచ్యాన్ ప్రాణాన్ స ఏష వైశ్వానరో
విశ్వరూపః ప్రాణోఽ గ్నిరుదయతే. తదేతదృచాఽభ్యుక్తం ॥ ॥ 1.6 ॥

విశ్వరూపం హరిణం జాతవేదసం పరాయణం జ్యోతిరేకం తపంతం
సహస్రరశ్మిః శతధా వర్తమానః ప్రాణః ప్రజానాముదయత్యేష సూర్యః ॥ ॥ 1.7 ॥

సంవత్సరో వై ప్రజాపతిస్తస్యాయనే దక్షణం చోత్తరం చ ।
తద్యే హ వై తదిష్టాపూర్తే కృతమిత్యుపాసతే తే చాంద్రమసమేవ
లోకమభియంతే. త ఏవ పునరావర్తంతే తస్మాదేత ఋషయః
ప్రజాకామా దక్షిణం ప్రతిపద్యంతే. ఏష హ వై రయిర్యః పితృయాణః ॥ ॥ 1.8 ॥

అథోత్తరేణ తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా విద్యయాఽఽత్మాన మన్విష్యాదిత్య
మభిజయంతే. ఏతద్వై ప్రాణానామాయతన మేత దమృత మభయమేతత్
పరాయణమేతస్మాన్న పునరావర్తంత ఇత్యేష నిరోధస్తదేష శ్లోకః ॥ ॥ 1.9 ॥

పంచపాదం పితరం ద్వాదశాకృతిం దివ ఆహుః పరే అర్ధే పురీషిణం ।
అథేమే అన్య ఉ పరే విచక్షణం సప్తచక్రే షడర ఆహురర్పితమితి ॥ ॥ 1.10 ॥

మాసోవై ప్రజాపతిస్తస్య కృష్ణపక్ష ఏవ రయిః శుక్లః ప్రణస్తస్మాదేత
ఋషయః శుక్ల ఇష్టం కుర్వంతీతర ఇతరస్మిన్ ॥ ॥ 1.11 ॥

అహోరాత్రో వై ప్రజాపతిస్తస్యాహరేవ ప్రాణో రాత్రిరేవ రయిఃప్రాణం
వా ఏతే ప్రస్కందంతి యే దివా రత్యా సంయుజ్యంతే బ్రహ్మచర్యమేవ
తద్యద్ రాత్రౌ రత్యా సంయుజ్యంతే ॥ ॥ 1.12 ॥

అన్నం వై ప్రజాపతిస్తతో హ వై తద్రేతస్తస్మాదిమాః ప్రజాః
ప్రజాయంత ఇతి ॥ ॥ 1.13 ॥

తద్యే హ వై తత్ ప్రజాపతివ్రతం చరంతి తే మిథునముత్పాదయంతే । తేషామేవైష బ్రహ్మలోకః యేషాం తపో బ్రహ్మచర్యం యేషు సత్యం ప్రతిష్ఠితం॥ ॥ 1.14 ॥

తేషామసౌ విరజో బ్రహ్మలోకో న యేషు జిహ్మమనృతం
న మాయా చేతి॥ ॥ 1.15 ॥

## ఇతి ప్రశ్నోపనిషది ప్రథమః ప్రశ్నః

## అథ ద్వితీయః ప్రశ్నః

అథ హైనం భార్గవో వైదర్భిః పప్రచ్ఛ, భగవన్ కత్యేవ దేవాః ప్రజాం
విధారయంతే కతర ఏతత్ ప్రకాశయంతే కః పునరేషాం వరిష్ఠ ఇతి॥ ॥ 2.1 ॥

తస్మైస హోవాచాకాశో హ వా ఏష దేవో వాయురగ్నిరాపః
పృథివీ వాఙ్మనశ్చక్షుః శ్రోత్రం చ తే ప్రకాశ్యాభివదంతి
వయమేతద్బాణమవష్టభ్య విధారయామః॥ ॥ 2.2 ॥

తాన్ వరిష్ఠః ప్రాణ ఉవాచ. మా మోహమాపద్యథ అహమేవైతత్
పంచధాఽఽత్మానం ప్రవిభజ్యైతద్బాణమవష్టభ్య విధారయామీతి
తేఽశ్రద్దధానా బభూవుః ॥ ॥ 2.3 ॥

సోఽభిమానాదూర్ధ్వముత్క్రామత ఇవ తస్మిన్నుత్క్రామత్యథేతరే సర్వ ఏవోత్క్రామంతే
తస్మింశ్చ ప్రతిష్ఠమానే సర్వ ఏవ ప్రాతిష్ఠంతే. తద్యథా మక్షికా మధుకరరాజాన
ముత్క్రామంతం సర్వఏవోత్క్రమంతే తస్మిగ్ంశ్చ ప్రతిష్ఠమానే సర్వాఏవ ప్రాతిష్ఠంత
ఏవం వాఙ్మనశ్చక్షుః శ్రోత్రం చ తే ప్రీతాః ప్రాణం స్తున్వంతి ॥ ॥ 2.4 ॥

ఏషోఽగ్నిస్తపత్యేష సూర్య ఏష పర్జన్యో మఘవానేష వాయుః ।
ఏష పృథివీ రయిర్దేవః సదసచ్చామృతం చ యత్ ॥ ॥ 2.5 ॥

అరా ఇవ రథనాభౌ ప్రాణే సర్వం ప్రతిష్ఠతం ।
ఋచో యజూంషి సామాని యజ్ఞః క్షత్రం బ్రహ్మచ ॥ ॥ 2.6 ॥

ప్రజాపతిశ్చరసి గర్భేత్వమేవ ప్రతిజాయసే తుభ్యం ప్రాణ ।
ప్రజాస్త్విమా బలిం హరంతి యః ప్రాణైః ప్రతితిష్ఠసి ॥ ॥ 2.7 ॥

దేవానామసి వహ్నితమః పితౄణాం ప్రథమా స్వధా ।
ఋషీణాం చరితం సత్యమథర్వాంగిరసామసి ॥ ॥ 2.8 ॥

ఇంద్రస్త్వం ప్రాణ తేజాసా రుద్రోఽసి పరిరక్షితా ।
త్వమంతరిక్షే చరిసి సూర్యస్త్వం జ్యోతిషాం పతిః ॥ ॥ 2.9 ॥

యదా త్వమభివర్షస్యథేమాః ప్రాణతే ప్రజాః ।
ఆనందరూపాస్తిష్ఠంతి కామాయాన్నం భవిష్యతీతి ॥ ॥ 2.10 ॥

వ్రాత్యస్త్వం ప్రాణైకర్షిరత్తా విశ్వస్య సత్పతిః ।
వయమాద్యస్య దాతారః పితా త్వం మాతరిశ్వనః ॥ ॥ 2.11 ॥

యా తే తనూర్వాచి ప్రతిష్ఠితా యా శ్రోత్రే యా చ చక్షుషి ।
యా చ మనసి సంతతా శివాం తాం కురు మోత్క్రమీః ॥ ॥ 2.12 ॥

ప్రాణద్యం వశే సర్వం త్రిదివే యత్ ప్రతిష్ఠితం ।
మాతేవ పుత్రాన్ రక్షస్వ శ్రీశ్చ ప్రజ్ఞాం చ విధేహి న ఇతి ॥ ॥ 2.13 ॥

**ఇతి ప్రశ్నోపనిషది ద్వితీయః ప్రశ్నః**

## తృతీయః ప్రశ్నః

అథ హైనం కౌశల్యశ్చాశ్వలాయనః పప్రచ్ఛ. భగవన్ కుత ఏష ప్రాణో జాయతే కథమాయాత్యస్మిన్ శరీరే ఆత్మానం వా ప్రవిభజ్య కథం ప్రాతిష్ఠతే కేనోత్క్రమతే కథం బాహ్యమభిధత్తే కథమధ్యాత్మమితి ॥ ॥ 3.1 ॥

తస్మైస హోవాచాతిప్రశ్నాన్ పృచ్ఛసి బ్రహ్మిష్ఠోఽసీతి
తస్మాత్తేఽహం బ్రవీమి ॥ ॥ 3.2 ॥

ఆత్మన ఏష ప్రాణో జాయతే. యథైషా పురుషే
ఛాయైతస్మిన్నేతదాతతం మనోకృతేనాయాత్యస్మిఞ్శరీరే ॥ ॥ 3.3 ॥

యథా సమ్రాదేవాధికృతాన్ వినియుంక్తే. ఏతాన్ గ్రామానేతాన్
గ్రామానధితిష్ఠస్వేత్యేవ మేవైష ప్రాణ ఇతరాన్ ప్రాణాన్ పృథక్
పృథగేవ సన్నిధత్తే ॥ ॥ 3.4 ॥

పాయూపస్థేఽపానం చక్షుఃశ్రోత్రే ముఖనాసికాభ్యాం ప్రాణః స్వయం
ప్రాతిష్ఠతే మధ్యే తు సమానః ఏష హ్యేతద్ధుతమన్నం సమం నయతి
తస్మాదేతాః సప్తార్చిషో భవంతి ॥ ॥ 3.5 ॥

హృది హ్యేష ఆత్మా. అత్రైతతదేకశతం నాడీనాం తాసాం శతం
శతేమేకైకస్యాం ద్వాసప్తతిర్ద్వాసప్తతిః ప్రతిశాఖానాడీసహస్రాణి
భవంత్యాసు వ్యానశ్చరతి ॥ ॥ 3.6 ॥

అథైకయోర్ధ్వ ఉదానః పుణ్యేన పుణ్యం లోకం నయతి పాపేన
పాపముభాభ్యామేవ మనష్యలోకం ॥ ॥ 3.7 ॥

ఆదిత్యో హ వై బాహ్యః ప్రాణ ఉదయత్యేష హ్యేనం చాక్షుషం
ప్రాణమనుగృహ్ణానః. పృథివ్యాం యా దేవతా సైషా పురుషస్య
అపానమవష్టభ్యాంతరా యదాకాశః స సమానో వాయుర్వ్యానః ॥ ॥ 3.8 ॥

తేజో హ వా ఉదానస్తస్మాదుపశాంతతేజాః
పునర్భవమింద్రియైర్మనసి సంపద్యమానైః ॥ ॥ 3.9 ॥

యచ్చిత్తస్తేనైష ప్రాణమాయాతి ప్రాణస్తేజసా యుక్తః సహాత్మనా
తథాసంకల్పితం లోకం నయతి ॥ ॥ 3.10 ॥

య ఏవం విద్వాన్ ప్రాణం వేద న హాస్య ప్రజా
హీయతేఽమృతో భవతి తదేషః శ్లోకః ॥ ॥ 3.11 ॥

ఉత్పత్తిమాయతిం స్థానం విభుత్వం చైవ పంచధా.
అధ్యాత్మం చైవ ప్రాణస్య విజ్ఞాయామృతమశ్నుతే
విజ్ఞాయామృతమశ్నుత ఇతి ॥ ॥ 3.12 ॥

## ఇతి ప్రశ్నోపనిషది తృతీయః ప్రశ్నః

## చతుర్థః ప్రశ్నః

అథ హైనం సౌర్యాయణి గార్గ్యః పప్రచ్ఛ. భగవన్నేతస్మిన్ పురుషే
కాని స్వపంతి కాన్యస్మింజాగ్రతి కతర ఏష దేవః స్వప్నాన్ పశ్యతి
కస్యైతత్ సుఖం భవతి కస్మిన్ను సర్వేసంప్రతిష్ఠితా భవంతీతి ॥ ॥ 4.1 ॥

తస్మైస హోవాచ యథా గార్గ్య మరీచయోఽర్కస్యాస్తం గచ్ఛతః సర్వ
ఏతస్మింస్తేజోమండల ఏకీభవంతి తాః పునః పునరుదయతః ప్రచరంత్యేవం
హ వై తత్ సర్వం పరే దేవే మనస్యేకీభవంతి తేన తర్హ్యేష పురుషోన
శృణోతి న పశ్యతి న జిఘ్రతి న రసయతే న స్పృశతే నాభివదతే
నాదత్తే నానందయతే న విసృజతే నేయాయతే స్వపితీత్యాక్షతే ॥ ॥ 4.2 ॥

ప్రాణాగ్నయ ఏవైతస్మిన్ పురే జాగ్రతి. గార్హపత్యో హ
వా షోఽపానోవ్యానోఽన్వాహార్యపచనో యద్గార్హపత్యాత్
ప్రణీయతే ప్రణయనాదాహవనీయః ప్రాణః ॥ ॥ 4.3 ॥

యదుచ్ఛ్వాసనిఃశ్వాసౌవేతావాహుతీ సమం నయతీతి స సమానః
మనో హ వావ యజమానః. ఇష్టఫలమేవోదానః.
స ఏనం యజమానమహరహర్బ్రహ్మ గమయతి ॥ ॥ 4.4 ॥

అత్రైష దేవః స్వప్నే మహిమానమనుభవతి. యద్ధృష్టం దృష్టమనుపశ్యతి
శ్రుతం శ్రుతమేవార్థమనుశృణోతి దేశదిగంతరైశ్చ ప్రత్యనుభూతం పునః
పునః ప్రత్యనుభవతి దృష్టం చాదృష్టం చ శ్రుతం చాశ్రుతం చానుభూతం
చాననుభూతం చ సచ్చాసచ్చ సర్వం పశ్యతి సర్వః పశ్యతి ॥ ॥ 4.5 ॥

స యదా తేజసాఽభిభూతో భవతి. అత్రైష దేవః స్వప్నాన్న
పశ్యత్యథ తదైతస్మిన్ శరీరే ఏతత్సుఖం భవతి ॥ ॥ 4.6 ॥

సయథా సోమ్య వయాంసి వాసోవక్షం సంప్రతిష్ఠంతే. ఏవం
హ వై తత్ సర్వం పర ఆత్మని సంప్రతిష్ఠతే ॥ ॥ 4.7 ॥

పృథివీ చ పృథివీమాత్రా చాపశ్చాపోమాత్రా చ తేజశ్చ తేజోమాత్రా చ
వాయుశ్చ వాయుమాత్రా చాకశశ్చాకాశమాత్రా చ చక్షుశ్చ ద్రష్టవ్యం
చశ్రోత్రం చ శ్రోతవ్యం చ ఘ్రాణం చ ఘ్రాతవ్యం చ రసశ్చ
రసయితవ్యం చ త్వక్చ స్పర్శయితవ్యం చ వాక్చ వక్తవ్యం చ హస్తౌ
చాదాతవ్యం చోపస్థశ్చానందయితవ్యం చ పాయుశ్చ విసర్జయితవ్యం చ
పాదౌ చ గంతవ్యం చ మనశ్చ మంతవ్యం చ బుద్ధిశ్చ బోద్ధవ్యం
చాహంకారశ్చాహంకర్తవ్యం చ చిత్తం చ చేతయితవ్యం చ తేజశ్చ
విద్యోతయితవ్యం చ ప్రాణశ్చ విధారయితవ్యం చ ॥ ॥ 4.8 ॥

ఏష హి ద్రష్టా స్ప్రష్టా శ్రోతా ఘ్రాతా రసయితా మంతా బోద్ధా కర్తా
విజ్ఞానాత్మా పురుషః. స పరేఽక్షర ఆత్మని సంప్రతిష్ఠతే ॥ ॥ 4.9 ॥

పరమేవాక్షరం ప్రతిపద్యతే స యో హ వై తదచ్ఛాయమశరీమలోహితం
శుభ్రంక్షరం వేదయతే యస్తు సోమ్య । స సర్వజ్ఞః సర్వో భవతి ।
తదేష శ్లోకః ॥ ॥ 4.10 ॥

విజ్ఞానాత్మా సహ దేవైశ్చ సర్వైః ప్రాణా భూతాని సంప్రతిష్ఠంతి యత్ర
తదక్షరం వేదయతే యస్తు సోమ్యస సర్వజ్ఞః సర్వమేవావివేశేతి ॥ ॥ 4.11 ॥

## ఇతి ప్రశ్నోపనిషది చతుర్థః ప్రశ్నః

## పంచమః ప్రశ్మః

అథ హైనం శైబ్యః సత్యకామః పప్రచ్ఛ । స యో హ వై
తద్భగవన్మనుష్యేషు ప్రాయణాంతమోంకారమభిధ్యాయీత ।
కతమం వావ స తేన లోకం జయతీతి । తస్మై స హోవాచ ॥ ॥ 5.1 ॥

ఏతద్వై సత్యకామ పరం చాపరం చ బ్రహ్మ యదోంకారః ।
తస్మాద్విద్వానేతేనైవాయతనేనైకతరమన్వేతి ॥ ॥5.2 ॥

స యద్యేకమాత్రమభిధ్యాయీత స తేనైవ సంవేదితస్తూర్ణమేవ
జగత్యామభిసంపద్యతే । తమృచో మనుష్యలోకముపనయంతే స తత్ర
తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా సంపన్నో మహిమానమనుభవతి ॥ ॥ 5.3 ॥

అథ యది ద్విమాత్రేణ మనసి సంపద్యతే సోఽన్తరిక్షం యజుర్భిరున్నీయతే
సోమలోకం । స సోమలోకే విభూతిమనుభూయ పునరావర్తతే ॥ ॥ 5.4 ॥

యః పునరేతం త్రిమాత్రేణోమిత్యేతేనైవాక్షరేణ పరం పురుషమభి ।
ధ్యాయీత స తేజసి సూర్యే సంపన్నః । యథా పాదోదరస్త్వచా

వినిర్ముచ్యతఏవం హ వై స పాప్మనా వినిర్ముక్తః స సామభిరున్నీయతే
బ్రహ్మలోకం స ఏతస్మాజ్జీవఘనాత్పరాత్పరం పురిశయం
పురుషమీక్షతే. తదేతౌ శ్లోకౌ భవతః ॥ ॥ 5.5 ॥

తిస్రో మాత్రా మృత్యుమత్యః ప్రయుక్తా అన్యోన్యసక్తాః
అనవిప్రయుక్తాః క్రియాసు బాహ్యాభ్యంతరమధ్యమాసు
సమ్యక్ ప్రయుక్తాసు న కంపతే జ్ఞః ॥ ॥ 5.6 ॥

ఋగ్భిరేతం యజుర్భిరంతరిక్షంసామభిర్యత్ తత్ కవయో వేదయంతే.
తమోంకారేణైవ ఆయతనేనాన్వేతి విద్వాన్
యత్తచ్ఛాంతమజరమమృతమభయం పరం చేతి ॥ ॥ 5.7 ॥

**ఇతి ప్రశ్నోపనిషది పంచమః ప్రశ్నః**

**అథ షష్ఠః ప్రశ్నః**

అథ హైనం సుకేశా భారద్వాజః పప్రచ్ఛ । భగవన్ హిరణ్యనాభఃకౌసల్యో
రాజపుత్రో మాముపేత్యైతం ప్రశ్నమపృచ్ఛత । షోడశకలం భారద్వాజ
పురుషం వేత్థ । తమహం కుమారమబ్రువం నాహమిమం వేద ।
యద్యహమిమమవేదిషం కథం తే నావక్ష్యమితి । సమూలో వా ఏష
పరిశుష్యతి యోఽనృతమభివదతి తస్మాన్నార్హమ్యనృతం వక్తుం । స తూష్ణీం
రథమారుహ్య ప్రవవ్రాజ । తం త్వా పృచ్ఛామి క్వాసౌ పురుష ఇతి ॥ ॥ 6.1 ॥

తస్మై స హోవాచేహైవాంతఃశరీరే సోమ్య స పురుషో
యస్మిన్నేతాః షోడశకలాః ప్రభవంతీతి ॥ ॥ 6.2 ॥

స ఈక్షాంచక్రే. కస్మిన్నహముత్క్రాంత ఉత్క్రాన్తో భవిష్యామి
కస్మిన్వాప్రతిష్ఠితే ప్రతిష్ఠాస్యామీతి ॥ ॥ 6.3 ॥

స ప్రాణమసృజత ప్రాణాచ్ఛ్రద్ధాం ఖం వాయుర్జ్యోతిరాపః
పృథివీంద్రియం మనః అన్నమన్నాద్వీర్యం తపో మంత్రాః
కర్మ లోకాః లోకేషు చ నామ చ ॥ ॥ 6.4 ॥

స యథేమా నద్యః స్యందమానాః సముద్రాయణాః సముద్రం ప్రాప్యాస్తం
గచ్ఛంతి భిద్యతే తాసాం నామరూపే సముద్ర ఇత్యేవః ప్రోచ్యతే ।
ఎవమేవాస్య పరిద్రష్టురిమాః షోడశకలాః పురుషాయణాః పురుషం
ప్రాప్యాస్తం గచ్ఛంతి భిద్యేతే చాసాం నామరూపే పురుష ఇత్యేవ
ప్రోచ్యతే స ఏషోఽకలోఽమృతో భవతి తదేష శ్లోకః ॥ ॥ 6.5 ॥

అరా ఇవ రథనాభౌ కలా యస్మిన్ప్రతిష్ఠితాః ।
తం వేద్యం పురుషం వేద యథ మా వో మృత్యుః పరివ్యథా ఇతి ॥ ॥ 6.6 ॥

తాన్ హోవాచైతావదేవాహమేతత్ పరంబ్రహ్మ వేద । నాతః పరమస్తీతి ॥॥ 6.7 ॥

తే తమర్చయంతస్త్వం హి నః పితా యోఽస్మాకమవిద్యాయాః పరం పారం
తారయసీతి. నమః పరమఋషిభ్యో నమః పరమఋషిభ్యః ॥ ॥ 6.8 ॥

**ఇతి ప్రశ్నోపనిషది షష్ఠః ప్రశ్నః**

**ఇత్యుపనిషత్**

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి ప్రశ్నోపనిషత్ సమాప్తః**